RNI NO. TELTEL201876342

# లోకంతీరు

సామాజిక, రాజకీయ దిన పత్రిక

నిజామాబాద్ కామారెడ్డి

నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ | సోమవారం | 02-09-2024 | పేజీలు : 08 | వెల ; 3.00



## రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై అందరూ అలెర్ట్‌గా ఉండాలి

### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) : రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు,ఉన్నతస్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని అత్యవసరంగా సమీక్షించారు.ప్రధాన కార్యదర్శి, డీజీపీ, మున్సిపల్, విద్యుత్, పంచాయతీ రాజ్, హైడ్రా, ఇరిగేషన్ అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని టెలి కాన్ఫరెన్స్ లో సీఎం ఆదేశించారు.అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, ఎస్పీలు, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు 24 గంటలు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమయంలో అధికారులెవరూ సెలవులు పెట్టొద్దని, ఇప్పటికే సెలవుపై ఉన్నవారు వెంటనే విధుల్లో చేరి సహాయక పనుల్లో నిమగ్నం కావాలని ఆదేశించారు.అత్యవసర విభాగాల అధికారులు క్షేత్ర స్థాయిలోనే ఉండాలని, ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపాలని సీఎం చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టాలన్నారు.అత్యవసర పనులుంటే తప్ప ఎవరూ బయటకు రావొద్దని ప్రజలందరికీ ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవసరం ఉన్నా అధికారులకు ఫోన్లో సమాచారం ఇవ్వాలని సూచించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్థానికంగా ఉంటూ సహాయక కార్యక్రమాలు చేపట్టాలని, 24 గంటలు అలెర్ట్ గా ఉంటూ సహాయ కార్యక్రమాల్లో భాగం కావాలని పార్టీ కార్యకర్తలనూ ముఖ్యమంత్రి ఆదేశించారు.

## తెలంగాణలో 6 రోజులు వర్షాలు.. ఈ ప్రాంతాల్లో నేడు రెడ్ అలర్ట్

- హైదరాబాద్ వాతావరణం కేంద్రం ప్రకటన
- ఆరు రోజులపాటు తేలిక పాటి నుంచి అతి తీవ్ర వర్షాలు పడే అవకాశం
- నేడు ఖమ్మం, కరీంనగర్‌తో పాటు పలు జిల్లాల్లో అతి తీవ్ర వర్షాలు కురుస్తాయని హెచ్చరిక
- హైదరాబాద్ నగరంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్, సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో తడిసి ముద్దవుతున్న తెలంగాణ ప్రజలకు భారత వాతావరణ శాఖ హైదరాబాద్ కేంద్రం కీలక ప్రకటన చేసింది. రానున్న ఆరు రోజుల పాటు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని అప్రమత్తం చేసింది. పిడుగులు పడే అవకాశం చాలా ఎక్కువగా ఉందని హెచ్చరించింది.




ఈ ప్రాంతాల్లో ఇవాళ అతి తీవ్ర వర్షాలు..

రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం రెడ్ అలర్ట్ జారీ చేసింది. వివిధ ప్రాంతాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయని, ఈ జాబితాలో కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలు ఉన్నాయని వాతావరణ కేంద్రం అప్రమత్తం చేసింది.

ఈ ప్రాంతాల్లో తీవ్ర వర్షాలు

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ జాబితాలో ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలతో పాటు కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, హన్మకొండ, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలు ఉన్నాయి.

ఇక భారీ వర్షాలు కురవడానికి అవకాశం ఉన్న ప్రాంతాల జాబితాలో రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలు ఉన్నాయని, ఈ ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని అప్రమత్తం చేసింది. గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీయనున్నాయని హెచ్చరించింది.

శనివారం దాకా వర్షాలు..

రాష్ట్రంలో శనివారం దాకా ఆరు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. సోమవారం రాష్ట్రంలోని అత్యధిక భాగంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని సూచించింది. ఆదిలాబాద్, కొమరం భీమ్‌లోని కొన్ని ప్రాంతాలతో పాటు, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం కూడా పరిస్థితి ఇదే విధంగా ఉండే అవకాశం ఉందని తెలిపింది. ఇక బుధవారం నుంచి శనివారం వరకు తేలిక పాటి నుంచి మోస్తరు, కొన్ని చోట్ల భారీ వర్షాలు పడొచ్చని హెచ్చరించింది.

## విజయవాడలో వరద బుడమేరు ఉగ్రరూపం



- విజయవాడ సింగ్ నగర్, ఇతర ప్రాంతాలు నీట మునక
- వరద బాధితులకు ధైర్యం చెప్పిన సీఎం చంద్రబాబు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో సమీక్ష

విజయవాడ , సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) : కుండపోత వర్షాలతో విజయవాడ నగరం నీట మునిగింది. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు వరద ముంపు ప్రాంతాలను బోటులో వెళ్లి పరిశీలించారు. బుడమేరు పొంగి ముంపునకు గురైన సింగ్ నగర్ ప్రాంతానిక వెళ్లి బాధితులను పరామర్శించారు.ఎవరూ అధైర్య పడొద్దని, తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తనను చూసి చేతులూపుతున్న వరద బాధితులను ఉద్దేశించి... "మీరేమీ బాధపడొద్దు... అన్నీ నేను చూసుకుంటాను" అంటూ సంజ్ఞల ద్వారా స్పష్టం చేశారు.ఇక సింగ్ నగర్ లో



గండి పూడ్చడంపై అధికారులతో మాట్లాడారు. ముందు, వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రాణ నష్టం జరగకుండా నివారించాలని సూచించారు. అనంతరం, ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన చంద్రబాబు... మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద బాధితుల కష్టాలు తీర్చేంత వరకు విశ్రమించేది లేదని దిశానిర్దేశం చేశారు. పాలు, ఆహారం, నీళ్లు, కొవ్వొత్తులు, టార్చి లైట్లు తెప్పించి, బాధితులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. లక్ష మందికి సరిపోయే ఆహారం సిద్ధం చేయాలని, బాధితులకు సరఫరా చేయాలని స్పష్టం చేశారు. మొదట, అందుబాటులో ఉన్న ప్యాకేజ్డ్ ఫుడ్ వెంటనే పంపిణీ చేయాలని తెలిపారు. విజయవాడలో ఉన్న అన్ని షాపుల నుంచి వాటర్ బాటిళ్లు తెప్పించాలని పేర్కొన్నారు. ఆహారం గురించి అక్షయ పాత్ర, ఇతర ఏజెన్సీలను సంప్రదించాలని, ఖర్చు గురించి ఆలోచన చేయొద్దని తేల్చి చెప్పారు.బుడమేరకు ఊహించని స్థాయిలో వరద రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, ప్రతి ఒక్క బాధితుడికి సాయం అందిద్దాం అని అధికారులకు నిర్దేశించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ, అమిత్ షా ఫోన్

### - వరద పరిస్థితులపై ఆరా, సాయం అందిస్తామని హామీ

హైదరాబాద్, సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) : సీఎం రేవంత్ రెడ్డితో ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ లో మాట్లాడారు. తెలంగాణలో వరద పరిస్థితులపై



ఆరా తీశారు. కేంద్ర తరపున అవసరమైన వరద సహాయక చర్యలు అందిస్తామని ప్రధాని మోదీ, అమిత్ షా హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫోన్ చేసి వరద పరిస్థితులపై ఆరా తీశారు. రాష్ట్రంలో వర్షాలు వరద పరిస్థితులను, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు ప్రధాని మోదీ. పలు జిల్లాల్లో భారీ వర్షం.. వరదతో వాటిల్లిన నష్టాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రాణ నష్టం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ సహాయక చర్యలను.. తీసుకున్న జాగ్రత్తలను సీఎం రేవంత్ రెడ్డి ప్రధానికి వివరించారు. ఖమ్మం జిల్లాలో ఎక్కువ నష్టం సంభవించిందని ప్రధానికి తెలిపారు. ప్రాణ నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించినందుకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రధాని అభినందించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో సేవలు అందించే హెలికాప్టర్లను పంపిస్తామని ప్రధాని సీఎం రేవంత్ రెడ్డికి హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం తరపున అవసరమైన వరద సహాయక చర్యలు అందిస్తామని ప్రధాని తెలిపారు.

## సెలవులు క్యాన్సిల్ అందరు రావాల్సిందే

### - జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) : తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలోనే.. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనూ ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తూ నగరాన్ని



అతలాకుతలం చేస్తున్నాయి. ప్రస్తుతం వరుణుడు కొంత గ్యాప్ ఇచ్చినా.. మరో 24 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే.. హైదరాబాద్ నగరానికి ఆరెంజ్ అలెర్ట్ కంటిన్యూ చేస్తున్నారు. మరోవైపు.. హుస్సేన్ సాగర్‌కు పెద్ద ఎత్తున వరద వస్తూనే ఉంది. ఇప్పటికే ఫుల్ ట్యాంక్ లెవల్ పూర్తి చేసుకోగా.. తూములు ఓపెన్ చేసి.. నీటికి దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలోనే.. నగరంలో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా అన్ని విభాగాల సమన్వయంతో చర్యలు తీసుకుంటాన్నామని జీహెచ్ఎంసీ ఆమ్రపాలి తెలిపారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్**



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 1 ( లోకంతీరు ) :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాలకు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజుల సురేందర్ సోషల్ మీడియా ద్వారా తెలిపారు. అత్యవసరమైతేనే బయటకు రావాలని, శిథిలవ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసంలో ఉండవద్దని విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక నివాసం కొరకు మీ సమీప బంధువుల ఇంట్లో ఉండాలని లేక గ్రామంలో ఉన్న కమ్యూనిటీ భవనాలు ఉండాలని అలాగే కరెంట్ స్తంభాలను తాకరాదన్నారు. అలాగే ఇండ్ల పరిషత్ ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని వర్షాల ప్రభావం వలన విషసర్పాలు సంచరించే ప్రమాదం ఉన్నందున పెద్దలు చిన్నపిల్లలు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే కోరారు. ముంపు ప్రాంత ప్రజలను అవసరమైతే సురక్ష ప్రాంతాలకు తరలించాలని, వరద ఉదుర్తి తగ్గేవరకు ప్రభుత్వ సహాయ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలి

**- డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి, సీ.ఎస్**

**- వీ.సీ ద్వారా కలెక్టర్లు, సీ.పీలు, ఎస్పీలతో సమీక్ష**








**నిజామాబాద్, సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) :** రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఆదివారం వారు డీ.జీ.పీ డాక్టర్ జితేందర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద ప్రభావిత పరిస్థితులను సమీక్షించారు. ఒక్కో జిల్లా వారీగా ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, చేపడుతున్న సహాయక చర్యల గురించి ఆరా తీశారు. మరో రెండు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు. అధికారులు అందరూ క్షేత్రస్థాయిలోనే ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని, భారీ వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టేంతవరకు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైనా ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకుంటే తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని, అవసరమైన పక్షంలో రాష్ట్రం నుండి సహాయక బృందాలు పంపిస్తామని పేర్కొన్నారు. అయితే, ఎన్డీఆర్ఎఫ్ బృందాల వచ్చే వరకు వేచి చూడకుండా, పోలీసులు, ఫైర్ సిబ్బంది సేవలను వినియోగిస్తూ ప్రాణనష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 ప్లాటూన్ల పోలీస్ బలగాలు అందుబాటులో ఉన్నాయని సూచించారు. చేపల వేటకు, ఈత సరదా కోసం చెరువులు, కుంటలు, రిజర్వాయర్ల వద్దకు ఎవరూ వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ సిబ్బందిచే నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్థవంతంగా ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సమాయత్తం చేయాలన్నారు. ప్రస్తుత సమయంలో ఎవరు కూడా సెలవుల్లో వెళ్లకుండా, పూర్తి అప్రమత్తతో విధులు నిర్వర్తించేలా చూడాలన్నారు. వర్ష ప్రభావిత జిల్లాలలో పాఠశాలలకు సెలవు ప్రకటించాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస చర్యలు చేపట్టాలన్నారు. లో లెవల్ వంతెనలు, కాజ్ వే లపై నుండి నీరు ప్రవహిస్తున్న మార్గాల గుండా వాహనాల రాకపోకలను నిషేధిస్తూ, ఇతర ప్రాంతాల మీదుగా దారి మళ్లించాలని సూచించారు. చెరువులు, కుంటలు, వాగులు తెగిపోకుండా ముందస్తు అప్రమత్తతో కూడిన చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ వరద పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేకంగా భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాల వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని, ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం సమర్ధవంతంగా పని చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎవరూ సెలవు పెట్టొద్దు.. అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 1 ( లోకంతీరు ) :** తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాలతో జనం ఇబ్బందిపడుతున్న నేపథ్యంలో సెలవులు పెట్టొద్దంటూ అధికారులను ఆదేశించారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని



సూచించారు. వరదల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో అలర్ట్ గా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజలకు అవసరమైన సూచనలు చేయాలన్నారు. అవసరమైతే జనాలను ఇతర ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. ప్రాణ నష్టం నివారించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదురైతే ఫోన్ ద్వారా అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా సహాయక చర్యల్లో పాల్గొనాలంటూ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితర ప్రజాప్రతినిధులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. వరదలతో ఇబ్బంది పడుతున్న వారిని ఆదుకోవాలంటూ కాంగ్రెస్ కార్యకర్తలకు రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాలతో జనం ఇబ్బందిపడుతున్న నేపథ్యంలో సెలవులు పెట్టొద్దంటూ అధికారులను ఆదేశించారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. వరదల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో అలర్ట్ గా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజలకు అవసరమైన సూచనలు చేయాలన్నారు. అవసరమైతే జనాలను ఇతర ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. ప్రాణ నష్టం నివారించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదురైతే ఫోన్ ద్వారా అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా సహాయక చర్యల్లో పాల్గొనాలంటూ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితర ప్రజాప్రతినిధులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. వరదలతో ఇబ్బంది పడుతున్న వారిని ఆదుకోవాలంటూ కాంగ్రెస్ కార్యకర్తలకు రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

# వరదలో చిక్కుకున్న బస్సు..

## రాత్రంతా బిక్కుబిక్కుమంటూ అందులోనే ప్రయాణికులు

- వేములవాడ నుంచి మహబూబాబాద్ వెళ్తున్న బస్సు
- నెక్కొండ శివారులో వరద నీటిలో చిక్కుకుపోయిన వైనం
- బస్సులో 40 మంది ప్రయాణికులు
- రాత్రంతా నిద్రాహారాలు లేకుండా బిక్కుబిక్కుమంటూ గడిపిన ప్రయాణికులు
- ట్రాక్టర్ సాయంతో వారిని రక్షించి పాఠశాలలో షెల్టర్ కల్పించిన కలెక్టర్

**వరంగల్ రూరల్ , సెప్టెంబర్ 1 ( లోకంతీరు ) :** తెలంగాణలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలుచోట్ల రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. గతరాత్రి 40 మంది ప్రయాణికులతో వేములవాడ నుంచి మహబూబాబాద్



వెళ్తున్న ఆర్టీసీ బస్సు వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వెంకటాపురం శివారులో వరద నీటిలో చిక్కుకుపోయింది.తోపనపల్లి చెరువు పొంగడంతో బస్సు వరద నీటిలో చిక్కుకుపోయింది. అందులోని ప్రయాణికులు ఎటూ కదలలేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని అలాగే గడిపారు. తమను రక్షించాలని కోరుతూ బంధువులు, అధికారులకు ఫోన్ల ద్వారా సమాచారం అందించారు. రాతంత్రా నిద్రాహారాలు లేకుండా అలాగే గడిపారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ ఈ ఉదయం గ్రామానికి చేరుకున్నారు. ట్రాక్టర్ సహాయంతో బస్సులోని ప్రయాణికులను రక్షించి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు తరలించారు. వర్షం తగ్గిన అనంతరం వారిని వారి గమ్యస్థానాలకు చేరుస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలి

**- నియోజకవర్గ ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని ప్రకటన విడుదల చేసిన ఎమ్మెల్యే**

**- తాజా పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే**

**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 1 ( లోకంతీరు ) :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాబోయే రెండు మూడు రోజులపాటు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిచే అవకాశాలు ఉ



న్నాయని వాతావరణ శాఖ తెలిపిందని కావున ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని కోరారు. లోతట్టు ప్రాంతాలు నీవస ఉండే ప్రజలకు కావలసిన ఏర్పాట్లను సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను గుర్తించి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలలో ఆవస కేంద్రంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో చెరువులలో చేపలు పట్టడానికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని విపత్కరణ పరిస్థితి

3లో

లోకంతీరు

RNI NO. TELTEL201876342

పేజి-3

నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ సోమవారం 02-09-2024 పేజీలు : 08 వెల ; 3.00

# కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్, సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) : భారీ వర్షాల నేపథ్యంలో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నెలకొల్పిన కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ఆకస్మికంగా పరిశీలించారు. కంట్రోల్ రూమ్ ద్వారా ఫిర్యాదులు స్వీకరిస్తున్న విధానాన్ని, సంబంధిత అధికారులకు వెంటదివెంట సమాచారం తెలియజేస్తూ అప్రమత్తం చేస్తున్న తీరును పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, వాటిని ఎవరికి తెలియజేశారు తదితర వివరాలను కంట్రోల్ రూమ్ లో ఆపరేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న సమాచార పౌర సంబంధాల శాఖ టైపిస్టు అహ్మద్ పాషాను అడిగి తెలుసుకున్నారు. కంట్రోల్ రూమ్ కు సమాచారం అందిన వెంటనే సంబంధిత ప్రాంతాల అధికారులను అప్రమత్తం చేయాలని, నిరంతరంహా 24/7 గంటల పాటు కంట్రోల్ రూమ్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మరో రెండు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసినందున పూర్తి జాగరూకతతో అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. కాగా, వర్షాల వల్ల జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు నెలకొంటే ప్రజలు ఏ సమయంలోనైనా కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08462 – 220183 కు సమాచారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ఏ.ఓ ప్రశాంత్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ప్రశాంత్ కుక్కల

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 1 ( లోకంతీరు ) : ఎల్లారెడ్డి పట్టణంలోని ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ప్రశాంత్ కుక్కలను నియమించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్ తెలిపారు.



ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు గ్రామ అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వాడు అధ్యక్షులు ప్రశాంత్ కుక్కల మాట్లాడుతూ... తనపై నమ్మకంతో వార్డు అధ్యక్షునిగా బాధ్యత అప్పగించిన ఎమ్మెల్యే మదన్మోహన్ కు, తమకు సహకరించిన పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

# నేడు విద్యా సంస్థలకు సెలవు

## – కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



నిజామాబాద్, సెప్టెంబర్ 01( లోకంతీరు ) : భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు ఈ నెల 2వ తేదీన (సోమవారం) సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు విధిగా ఈ ఆదేశాలను పాటించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో విద్యా సంస్థలకు ముందస్తుగానే సోమవారం సెలవు ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# కృంగిన రోడ్డును పరిశీలిస్తున్న మండల అధికారులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి/ రాజంపేట ,సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) : జిల్లాలోని రాజంపేట



మండలం కొండాపూర్ గ్రామం నుండి మెదక్ వెళ్లే రహదారిలో నూతనంగా నిర్మించిన రోడ్డును రాజంపేట తహసిల్దార్, ఎంపిడిఓ, ఎంపీఓ ఆదివారం పరిశీలించారు. శనివారం రాత్రి నుండి ఆదివారం వరకు కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కృంగినట్లు తెలిపారు. రోడ్డు వెంబడి ప్రయాణికులు దూరంగా వెళ్లేట్లు ముళ్లపొదలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామాస్తులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 1 ( లోకంతీరు ) : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో



కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాలకు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డి బీఆర్ఎస్ యువ నాయకులు కామారెడ్డి జిల్లా అంబెడ్కర్ సంఘం ఉపాధ్యక్షులు అట్కారి బబ్లూ సోషల్ మీడియా ద్వారా తెలిపారు. అత్యవసరమైతేనే బయటకు రావాలని, శిథిలవ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసంలో ఉండవద్దని విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక నివాసం కొరకు మీ సమీప బంధువుల ఇంట్లో ఉండాలని లేక గ్రామంలో ఉన్న కమ్యూనిటీ భవనాలు ఉండాలని అలాగే కరెంట్ స్తంభాలను తాకరాదన్నారు. అలాగే ఇండ్ల పరిషత్ ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని వర్షాల ప్రభావం వలన విషసర్పాలు సంచరించే ప్రమాదం ఉన్నందున పెద్దలు చిన్నపిల్లలు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని బబ్లూ కోరారు. ముంపు ప్రాంత ప్రజలను అవసరమైతే సురక్ష ప్రాంతాలకు తరలించాలని, వరద ఉదుర్తి తగ్గేవరకు ప్రభుత్వ సహాయ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

( రెండవ పేజీ తరువాయి )

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలి

నెలకొంటే సంబంధిత స్థానిక ప్రజాప్రతినిధులకు, పోలీసు శాఖ, ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు కోరారు. ప్రజలకు ఎలాంటి బందులుంటే ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు తాజా పరిస్థితిని తన ఫోన్ లేదా మెసేజ్ ద్వారా అందించాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితిని అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులు ఆదేశించారు. వర్షాలు తగ్గుముఖం పట్టేంతవరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.

# తిమ్మారెడ్డి వైపు వెళ్లే వాళ్లు కళ్యాణి వాగు దాటిపోవద్దు


## - ఎస్సై మహేష్ సూచన



ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 1 ( లోకంతీరు ) : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పిల్లాడి మండలంలో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో ఎల్లారెడ్డి మండల పరిధిలోని తిమ్మారెడ్డి వైపు వెళ్లే కళ్యాణి కళ్యాణి వాగు ఉదృతంగా ప్రవహిస్తుండడంతో వాగును పరిశీలించి రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ తెలిపారు. ప్రజలు వాహనదారు అటు వెళ్లకుండా రాకపోకులకు కంచే ఏర్పాటు చేశారు. రెండు వైపులా ప్రజలు వాగు దాటేందుకు ప్రయత్నం చేయొద్దని సూచించారు.తిమ్మారెడ్డి, వెల్లుట్ల, వెల్లుట్లపేట గ్రామాలకు వెళ్లేవాళ్లు అన్న సాగర్ గ్రామం మీదుగా వెళ్లాలని ప్రజలకు వాహనదారులకు కోరారు. ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# శివాయిపల్లి గ్రామం వెళ్లే దారి మళ్లింపు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి/ రాజంపేట ,సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) : జిల్లాలోని రాజంపేట




మండల కేంద్రం నుండి శివాయిపల్లి, తలమడ్ల, పొందుర్తి, ఆరేపల్లి గ్రామాలకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా వెళ్లాలని రాజంపేట ఎస్సై సూచించారు. శనివారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు రాజంపేట మండల కేంద్రం నుండి శివాయిపల్లి వెళ్లే దారిలో ఉన్న ఆర్యాల వాగు పొంగి పొర్లుతున్న కారణంగా రాజంపేట ఎస్సై పుష్ప రాజ్ సిబ్బంది గ్రామస్తులతో కలసి వాగు వైపు వెళ్లకుండా ఆదివారం దారికి అడ్డంగా ముళ్ళపొదలు వేయించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లోకంతీరు


RNI NO. TELTEL201876342

పేజి-4

నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ సోమవారం 02-09-2024 పేజీలు : 08 వెల ; 3.00


# డెంగ్యూ జ్వరం జర జాగ్రత్త ఆదమరిస్తే అంతే






కామారెడ్డి ప్రతినిధి ,సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) : డెంగ్యూ జ్వరం అనేది దోమల ద్వారా వ్యాపించే వైరల్ ఇన్ఫెక్షన్. ఈ వైరస్ ప్రభావం వర్షా కాలంలో ఎక్కువగా ఉంటుంది. ఇది డెంగ్యూ వైరస్ నాలుగు రకాల (సీరోటైప్స్) ద్వారా కలుగుతుంది, అంటే, ఒకసారి డెంగ్యూ జ్వరం వచ్చిన తర్వాత మళ్ళీ మరో రకం వైరస్ వల్ల డెంగ్యూ రావచ్చు.

**డెంగ్యూ జ్వరం లక్షణాలు...!**

డెంగ్యూ జ్వరం యొక్క ఇతర లక్షణాలు సాధారణంగా జ్వరం వచ్చిన 4-10 రోజుల తరువాత ప్రారంభమవుతాయి.
ఇవి వ్యక్తికి వ్యక్తికి మారుతూ ఉంటాయి

1) తీవ్రమైన జ్వరం 104°F (40°C) వరకు ఉండే అధిక జ్వరం.
2) తలనొప్పి తీవ్రమైన తలనొప్పి మరియు కను గుడ్ల వెనుక నొప్పి
3) నొప్పులు కండరాలు, ఎముకలు మరియు కీళ్లలో తీవ్రమైన నొప్పి.
4) చర్మంపై దద్దుర్లు శరీరంపై ఎర్రటి మచ్చలు లేదా దద్దుర్లు వస్తాయి. కొందరికి దురద కూడా రావొచ్చు.
5 ) అలసట తీవ్రమైన అలసట ఉంటుంది.
6)వాంతులు, విరేచనాలు కొంతమందికి వాంతులు లేదా విరేచనాలు రావచ్చు.
7)రక్త స్రావం కొన్నిసార్లు చర్మం నుండి, ముక్కు నుండి, లేదా పేగులలో రక్త స్రావం కావచ్చు. మలం నలుపు రంగులో రావడం.

తీవ్ర డెంగ్యూ ( డెంగ్యూ హేమోరాజిక్ ఫీవర్ )
కొన్నిసార్లు డెంగ్యూ జ్వరం తీవ్రరూపం దాల్చుతుంది. దీన్ని డెంగ్యూ హేమోరాజిక్ ఫీవర్ అంటారు.

**దీని లక్షణాలు**

1) రక్తపోటు తగ్గిపోవడం
2) శరీరంలో ప్లేట్‌లెట్స్ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడం
3) పేగుల్లో లేదా ఇతర అవయవాలలో రక్తస్రావం

**నివారణ చర్యలు....!**

దోమ కాటు నుండి రక్షణ పొందడం, దోమలను నియంత్రించడం ఇంట్లో, బయట నీరు నిల్వ ఉండే ప్రదేశాలను తొలగించండి. నిల్వ నీటి కంటైనర్లు, కూలర్లు, పూల కుండీలు తరచుగా శుభ్రం చేయాలి.దోమ తెరలు ఉపయోగించడం సాయంత్రం దోమలు ఇంట్లోకి రాకుండా కిటికీలు, తలుపులు మూసి ఉంచాలి. మస్కిటో రిపెల్లెంట్స్ క్రీంలు వాడకం ఆరోగ్య కార్యకలాపాల్లో పాలుపంచుకోవడం స్థానిక పంచాయతీ, మున్సిపాలిటీలు దోమలను నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలకు సహకరించడం.

**చికిత్స విధానం....!**

డెంగ్యూ వైరస్‌కు నిర్దిష్ట చికిత్స లేదు, కానీ లక్షణాలపై ఆధారపడి చికిత్స ఇవ్వవచ్చు
ప్రధానమైన చికిత్స జ్వరం తగ్గించేందుకు పారాసిటామాల్ వంటి మందులు వాడాలి.హో అసిడిటీలను, రక్తస్రావం పెంచే ఇతర నొప్పుల మందులను నివారించాలి.ద్రవాలు అందించడం డీహైడ్రేషన్ తగ్గించేందుకు పుష్కలంగా ద్రవాలు, ఓఆర్ఎస్, లేదా పండ్ల రసాలు తాగాలి.ఆసుపత్రి అవసరం తీవ్రమైన సందర్భాల్లో ఆసుపత్రిలో చేరడం అవసరం అవుతుంది. రక్త సాంద్రత ( హిమాటోక్రిట్ )హో మరియు ప్లేట్‌లెట్‌ల సంఖ్యను నిరంతరం పరిశీలించాలి.

**ప్రజలకు సూచనలు...!**

స్వీయ సంరక్షణ చేయకూడదు డెంగ్యూ లక్షణాలు కనిపించినప్పుడు, సెల్ఫ్-మెడికేషన్ చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.పరిసరాల పరిశుభ్రత ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండే ప్రదేశాలు తొలగించడం, చెత్తను తొలగించి శుభ్రంగా ఉంచడం.డెంగ్యూ ప్రాణాంతకమైన వ్యాధి అని భయపడనవసరం లేదు. అన్ని జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యం. అవగాహనతో, శ్రద్ధతో డెంగ్యూ జ్వరాన్ని నివారించవచ్చు. అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## జిల్లాలో జోరుగా బిట్కాయిన్ బిజినెస్.....

- క్రిప్టో కరెన్సీ,బిట్ కాయిన్ పేర్లతో పెట్టుబడి పెట్టిస్తూ ...
- ప్రజలను మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టు
- నిర్మల్ జిల్లా పోలీసులు
- చట్ట వ్యతిరేక పనులు చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదు
- జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపిఎస్





నిర్మల్, సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) : ఇప్పుడున్న టెక్నాలజీతో ప్రజలను ఏదో ఆశ చూపించి మోసాలు చేస్తున్నారు కష్టపడ కుండాడబ్బులు సంపాదించాలని దురాశ తో కొంత మంది కలసి ప్రభుత్వ ఉద్యోగాలు చేసే వాళ్ళని, వ్యాపారాలు చేసే వాళ్ళని వారితో పాటు మద్య తరగతి వారిని ఏదో ఆశ చూపి బురిడి కొట్టించి వారందరినీ ఆన్లైన్ కాయిన్ వ్యాపారం గురించి తెలియపరచి వారితో డబ్బులు కట్టిస్తున్నారు. జిల్లా లో కడెం నుండి ప్రారంబించి ఇలా అన్ని జిల్లాల ప్రాంతాల ప్రజలను మోసాలు చేయడమే వీరి పని. కొన్ని రోజుల తర్వాత ఈ స్క్రిప్ట్ కాయిన్ మోసపూరితమని తెలవడంతో ప్రజలు పోలీసులను ఆశ్రయించారు. నిర్మల్ పోలీస్ మీ పోలీస్ లో బాగంగా ఇట్టి విషయాని జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ఐపీఎస్ గారు తెలుసుకుని అవినాష్ కుమార్ ఐపీస్ గారికి నేతృత్వం లో ప్రత్యేక టీం ఏర్పాటు చేసినారు. అయితే మీరు ప్రత్యేక బృందాలుగా విడిపోయి వారిని పట్టుకోవడం జరిగిందని మొదటగా 1.సల్ల రాజ్ కుమార్ r/o నవాబులపేట్, కడం మండలం 2. సాయి కిరణ్ 3. కండిలా నరేష్, SGT ఉపాధ్యాయుడు, గంగాపూర్, కడెం మండలం 5. గంగాధర్, ఎక్సైజ్ ఎస్సై 6.

5లో

## భార్య తన దగ్గరికి రాదేమోనని ?

### మనస్తాపంతో భర్త ఆత్మహత్య

ఆర్మూర్/నందిపెట్,సెప్టెంబర్ 01( లోకంతీరు ) : తన భార్య తన దగ్గరికి రదేమోనని భార్య మొండికేయడంతో ఇక తన భార్య రాదేమోనన్న మనస్థాపంతో భర్త సుకృత్(22) గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన



నందిపేట మండలం ఖుద్వాన్ పూర్ గ్రామంలో చోటుచేసుకుంది.ఖుదాన్పూర్ కు చెందిన సుకృత్ అదే గ్రామానికి చెందిన రజితను ఏడాది క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు.తిరువూరు మధ్య గొడవలు జరగాపోలీస్ స్టేషన్ వరకు వెళ్ళింది.కాగ శుక్రవారం ఇరువురినీ పోలీస్ స్టేషన్ పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు. సుకృత్ తీరమారకపోవడంతో రజిత రానంటూ చెప్పడంతో మనస్థాపంతో పోలీస్ స్టేషన్ ఆవరణలోనే గడ్డి మందు తాగగా సుకృత్ ను చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర నికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ ఆదివారం మరణించినట్లు ఎస్సై హరిబాబు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లయి నట్లు ఎస్ ఐ తెలిపారు.

## వర్షానికి కూలిన ఇల్లు



ఎల్లారెడ్డి , సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) : హొరాత్రి నుంచి ఎడతెడపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో పట్టణంలో బీభత్సం సృష్టించింది. ఈ భారీ వర్షానికి పట్టణంలో పలు కాలనీలో ఇండలోకి వర్షపు నీరు వచ్చి చేరాయి. పట్టణంలోని ఎనిమిదవ వార్డుకు చెందిన కమ్మరి అనసూయ చెందిన ఇల్లు భారీ వర్షంతో ముందు భాగంలో కూలిపోయింది. ఈ ఘటనలో ఇల్లు కూలిన ప్రదేశంలో ఎవరు లేకపోవడంతో ప్రాణా భయం తప్పింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ అధికారులు హుటా హుటిన ఘటన స్థలానికి చేరుకొని శిథిలావస్థకు ఉన్న ఇళ్లలో ఉండకూడదని సూచించారు.

లోకంతీరు

RNI NO. TELTEL201876342

పేజి-5

నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ | సోమవారం | 02-09-2024 | పేజీలు : 08 | వెల ; 3.00

( నాలుగవ పేజీ తరువాయి )

# మోసపూరితమైన ఆన్లైన్ బిట్ కాయిన్ వ్యాపారం

మహేష్, ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్ తీసుకు వచ్చి విచారణ మొదలు పెట్టారు. సల్లా రాజ్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం .. యూనిట్ కాయిన్ / యు - బిట్ కాయిన్ అనే




ఆన్లైన్ వ్యాపారం లో పెట్టుబడి పెట్టండి మీకు డాలర్ ల రూపంలో మీకు వస్తాయి లేకుంటే మాది పూచీకత్తు అంటూ మరియు 500 రోజులలో (ఏడాదిన్నర) 5 నుండి 10 రెట్లు పెంచుకునే అవకాశం ! కనీస కొనుగోలు :- 50$ (5,000/-). గరిష్ట కొనుగోలు :- 10,000$ (10 లక్షలు). నాన్ వర్కింగ్ ఇన్ కం :- స్టేకింగ్ బోనస్ రోజుకు 0.5% అంటే నెలకు 15% (500 రోజులు). వర్కింగ్ ఇన్ కం :- రిఫరల్ బోనస్ 1% - 100%. లెవెల్ బోనస్ 1 - 50 లెవెల్స్. లీడర్ షిప్ బోనస్ :- 1* - 7* 10CR. ఇది కంపెనీ కాదు. ఉద్యోగం కాదు. వ్యాపారం కాదు. పెట్టుబడి కాదు.మీరు ఎంత మంది ని జాయిన్ చెపిస్తే మీకు అంతా లాభాలు వస్తుందని పెద్ద పెద్ద ఆశలు చూపించి వారందరిని మభ్యపెట్టి పెట్టి ఇట్టి వ్యాపారంలో చాలా మంది ఉద్యోగస్తుల్ని చిన్న, మధ్య తరగతి వారిచే పెట్టుబడి పెట్టించి నెలకి కొంత సొమ్ము వారికి చెల్లిస్తూ విస్తరించారు. ఇట్టి వ్యాపారానికి ఎటువంటి గుర్తింపు లేదు. బాధితుల పై ఈ పథకం ప్రభావం తీవ్రంగా ఉంది. అమాయకుల నుంచి వసూలు చేసిన సొమ్ము దుర్వినియోగం అవుతోంది, అక్రమార్కులు చేసిన తప్పుడు వాగ్దానాలను నమ్మి ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ వ్యాపారం వెబపోర్టల్ పనిచేయక పోతే ముందుగా జాయిన్ అయిన వారు లభ్యపడతారని కానీ ఎక్కువ శాతం కొత్తగా పెట్టుబడి పెట్టిన వారు నష్టపోతున్నారు. ముందుగా జాయిన్ అయిన వారికి మాత్రమే ప్రయోజనం చేకూర్చేలా ఈ వ్యాపారం రూపొందించబడింది.వీరు మొదటగా ఒకరిని జాయిన్ చేపించిన తర్వాత ఇంకొకరితో ఒత్తిడి తీసుక వస్తారు. మళ్లీ కొత్త వారిని జాయిన్ చేపిస్తారు. వీళ్లను సళ్ళ రాజ్ కుమార్ METAMASK లో ఖాతాను సృష్టించి, మరియు ఆ తర్వాత Ubit క్రిప్టోలో ఖాతాను తెరిచాడు. ప్రారంభ పెట్టుబడి 500 రోజుల వరకు లాక్ చేయబడిందని, ఆ తర్వాత పెట్టుబడి పెట్టిన డబ్బు రెట్టింపు అవుతుందని చెబుతాడు. అయితే, అతను కనీసం $ 3,000 (సుమారు 2,52,000) పెట్టుబడితో ఐదుగురి ని చేర్చినట్లయితే, అతను నిర్ణీత కమీషన్ రేటుతో రోజువారీ ఆదాయాన్ని పొందడం పొందుతారు. ఇదే కాక ఇంకొక బిజినెస్ లో కొత్త చెరికలు గొలుసు కట్టు లో గొలుసు పెరిగేకొద్దీ, కమీషన్ కూడా పెరుగుతుంది, పెట్టుబడి పెట్టిన డబ్బు విలువ మూడు రెట్లు పెరుగుతుందని వాగ్దానం చేస్తారు. లాభదాయకమైన ఒప్పందాలను అందించడం మరియు తప్పుడు వాగ్దానాలు చేయడం ద్వారా ఒక వ్యక్తిని స్కీమ్‌లో చేర్చవచ్చని సళ్ళ రాక కుమార్ వాళ్లని నమ్మిస్తాడు. నిర్మల్ జిల్లాలో Ubit అనే కరెన్సీ నెట్వర్క్ తో పాటు ఇతర వ్యక్తులను ఈ పథకానికి జాయిన్ చేస్తున్నట్లు తెలిపాడు. దీనికంతా ఇతను బాధ్యత వహించినట్లు విచారణ లో అంగీకరించాడు. ఇతను సి కిరణ్ ని గుర్తించి Ubit Network ను విస్తరించడంలో సాయికృష్ణ తో పాటు నరేష్, మహేష్, మరియు గంగాధర్ కీలకంగా ఉన్నారు, వీరందరూ ఒకరి తరువాత ఒకరు వ్యాపార లో చేరారు, తప్పుడు వాగ్దానాలతో వ్యక్తులను చేర్పించారు మరియు వారి డబ్బును ఎలా మోసం చేసారు అనే వివరాలను వివరించారు. 1 లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే 0.5% అంటే 500 రూపాయలు ఇస్తానని చెప్పి అమాయక ప్రజలను నమ్మించి Ubit Crypto లో పెట్టుబడి పెట్టమని నమ్మించి సళ్ళ రాజ్ కుమార్ మరియు మహేష్, గంగాధర్‌తో కలిసి గతంలో స్కూల్‌మేట్ అయిన సాయి కృష్ణ తో కుట్ర పన్నారని ఇతను ఒప్పుకున్నాడు.డబ్బు సంపాదించడం కోసం మరికొంతమంది అమాయక వ్యక్తులతో వాట్సాప్ గ్రూప్‌ని సృష్టించారు. ఈ సమాచారాన్ని గ్రూప్ లో చెరవేస్తూ అందరినీ ఆశ చూపిస్తూ చాలా పెద్ద ఎత్తున ప్రజలందరిని మోసం చేసి జాయిన్ చేపిస్తారు. ఇప్పటికైనా జిల్లా వాసులు ఇలాంటి మోసపూరితమైన బిజినెస్లకు మీరు కష్టపడి సంపాదించిన డబ్బులు ఇలాంటి ఆన్లైన్ బిజినెస్లకు పెట్టుకోవద్దని, మీ కుటుంబాలను రోడ్డల పాలు చేసుకోవద్దని, ఇలాంటివారు మళ్ళీ ఎవరైనా వస్తే మాకు సమాచారం తెలపండి అని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు.ఇట్టి కేసుని విచారించిటంలో చక్కటి ప్రతిభ చూపించినటువంటి అవినాష్ కుమార్ ఐపీఎస్ ఏఎస్పీ గారిని మరియు డిఎస్పి గంగారెడ్డి నిర్మల్ వారితోపాటు నిర్మల్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, నిర్మల్ రూరల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ , ఎస్సైలు సాయి కృష్ణ, ఎం రవి, రవీందర్ మరియు కానిస్టేబుల్ తిరుపతి , గణేష్, శోకత్, సతీష్ లను ఎస్పీ గారు ప్రశంసించారు

# రోజంతా జోరు వాన...!

## - పొంగి పొర్లిన వాగులు, వంకలు, చెరువు
## - ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచనలు

**ఎల్లారెడ్డి ,సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ఎల్లారెడ్డి మండలంలో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. రాత్రి నుంచి రోజంతా భారీ వర్షాలు కురిసింది. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉండడంతో అధికారులు,పోలీసు యంత్రాంగం అప్రమతమై ఇప్పటికప్పుడు సమస్యలను సమీక్షిస్తున్నారు. దీంతో ఎల్లారెడ్డి మండల పరిధిలోని తిమ్మారెడ్డి వైపు వెళ్లే కళ్యాణి కళ్యాణి వాగు ఉదృతంగా ప్రవహిస్తుండడంతో వాగును పరిశీలించి రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ తెలిపారు. ప్రజలు వాహనదారు అటు వెళ్లకుండా రాకపోకులకు కంచే ఏర్పాటు చేశారు. రెండు వైపులా ప్రజలు వాగు దాటేందుకు ప్రయత్నం చేయొద్దని సూచించారు.తిమ్మారెడ్డి, వెల్లుట్ల, వెల్లుట్లపేట గ్రామాలకు వెళ్లేవాళ్లు అన్న సాగర్ గ్రామం మీదుగా వెళ్లాలని ప్రజలకు వాహనదారులకు కోరారు. అదేవిధంగా మండలంలోని హాజీపూర్ తండా సూరాయి చెరువు అలుగు పోర్లడంతో స్థానిక తహసిల్దార్ అల్లం మహేందర్, ఎంపీ ఓ ప్రకాష్ చెరువు అలుగును పరిశీలించారు. కట్టకింద ప్రజలు ఎవరు బయటికి రావద్దని, ఎవరైనా బంధువులు వచ్చినట్లయితే సమాచారం ఇవ్వాలని తాండవాసుల కోరుతూ అలుగు ఇరువైపులా కంచె ఏర్పాటు చేశారు. అనంతరం పట్టణంలోని లోతట్టు కాలనీలో వర్షపు నీటితో జలమాలమయ్యాయి.





# బాధిత కుటుంబాలకు సహాయం







**రామారెడ్డి, సెప్టెంబరు 01 ( లోకంతీరు ) :** మండల కేంద్రంలో అకాల వర్షం కారణంగా కొందరి ఇళ్లలోకి వర్షపు నీరు చేరడం వలన వారిని మానవతా దృక్పథంతో నిరాశ్రయులైన కుటుంబాలను కమ్యూనిటీ హాలులో, పాఠశాలలో వసతులు ఏర్పాటు చేయడం జరిగింది. బాధిత కుటుంబాలకు తినడానికి ఉదయం అల్పాహారం అందించారు. అదేవిధంగా స్వచ్ఛందంగా 5:30 బ్యాచ్ సభ్యులు వంటలు చేసి వారికి ఆహారాన్ని అందించి ఆకలిని తీర్చారు. బాధిత కుటుంబాలు కొందరు గ్రామస్తులు దుప్పట్లను, బట్టలు, నిత్యవసర వస్తువులు, సహాయ సహకారాలు అందించారు. ఇలాంటి సందర్భంలో వెంటనే స్పందించిన యువతకు, గ్రామంలోని స్వచ్ఛందంగా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# గంగమ్మ వాగు జలకళ





**రామారెడ్డి , సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) :** తుఫాను ప్రభావం వలన రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మండలంలోని ఆయా గ్రామాలలో చెరువులు కుంటలు నిండుకుండలా నిండుకున్నాయి. అలుగు దూకిన వరద నీరు తగ్గని వర్షం వరద వృద్ధితో మండల కేంద్రంలోని గంగమ్మ వాగు ఆదివారం ఉప్పంగి ప్రవహిస్తున్న నీటిని చూడడానికి స్థానికులు చూసి పర్వశించిపోయారు. గత పది సంవత్సరాలుగా ఇలాంటి వరద వృద్ధుతి ఎన్నడూ రాలేదని ఈ సంవత్సరం అధిక వర్షం వలన రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఉద్యోగులు, సిబ్బందికి సీఎం అభినందనలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) :** రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నా, వరదల వల్ల చాలా చోట్ల ఇబ్బందికర పరిస్థితులు తలెత్తినా ప్రజానీకానికి అత్యవసర సేవలు అందించడంలో అహర్నిశలు శ్రమిస్తోన్న ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.విద్యుత్ పునరుద్దరణ పనుల్లో సిబ్బంది నిమగ్నమైన కొన్ని ఫోటోలను షేర్ చేస్తూ “భారీ వర్షంలో విరిగిన చెట్టు కొమ్మల మధ్య ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రానికి వెలుగులు పంచేందుకు రాజీలేని విధి నిర్వహణకు అంకితమైన విద్యుత్ ఉద్యోగులు, సిబ్బందికి, పోలీస్, మున్సిపల్ సిబ్బందికి నా అభినందనలు” అని ముఖ్యమంత్రి ఎక్స్‌లో పేర్కొన్నారు.



# లోకంతీరు

RNI NO. TELTEL201876342






నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ | సోమవారం | 02-09-2024 | పేజీలు : 08 | వెల : 3.00


## "చట్టం" దినపత్రిక ఎడిటర్ సిరిగాధ ప్రసాద్ కి కలం యోధ అవార్డు



నిజామాబాద్, సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) : నిజామాబాద్ నగరంలోని ఖలీల్వాడిలో గల రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సంగీత్ కల్చరర్స్ అకాడమీ వార్షికోత్సవంలో ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలు మరియు అవార్డుల ప్రధానోత్సవం ఉత్సవాన్ని నిర్వహించారు. అందులో భాగంగా వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి అవార్డులను ప్రధానం చేశారు. చట్టం దినపత్రిక ఎడిటర్ సిరిగాథ ప్రసాద్ కి కలం యోధ అవార్డును విశిష్ట అతిథులు ప్రముఖ సినీనటి ఎస్టర్ నోరోన్హా చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సినీ రచయిత కాసర్ల శ్యామ్, ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్ అమెరికా వాణి గడ్డం, నగర మున్సిపల్ కమిషనర్ మకరంద్, టీఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైని గంగారాం, నిజామాబాద్ డిఆర్డిఓ సాయి గౌడ్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, నిజామాబాద్ జి జి హెచ్ సూపరిండెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, సంగీత్ కల్చరల్ అకాడమీ నిర్వాహకులు, గాయని గాయకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేట్ తహశీల్దార్ గా శ్రీనివాస్ రావు



నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 01 (లోకంతీరు) : నాగిరెడ్డిపేట్ మండలం నూతన తహశీల్దార్ గా శ్రీనివాస్ రావు పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ తహశీల్దార్ గా పనిచేసిన లక్ష్మణ్ అవినీతి ఆరోపణ నేపథ్యంలో సస్పెషన్ గురి కావడంతో ఆయన స్థానంలో ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో డిఏవో గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రావు కు ఉన్నతాధికారులు అదనపు భాద్యతలు అప్పగించడంతో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు.

## ఎడతెరపి లేని వర్షాలు...
## నేలకొరిగిన భారీ వృక్షం

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 01( లోకంతీరు ) : రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో వరద నీరు





వచ్చి చేరడంతో.. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాని పరిస్థితి ఏర్పడింది. మండల కేంద్రంలోని రామాలయం దగ్గర బోధన్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై ప్రక్కనగల భారీ వృక్షం ఏడతెరవి లేకుండా కురుస్తున్న వర్షాలకు నెలకొరిగింది. చెట్టు రహదారికి అడ్డంగా పడిపోవడంతో గంటల తరబడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఈ మార్గంలో వెళ్తున్న ఎల్లారెడ్డి ఆర్డిఓ మన్నె ప్రభాకర్,తహశీల్దార్ శ్రీనివాసరావు కల్పించుకొని జాతీయ రహదారి సిబ్బంది సహాయంతో చెట్టును తొలగించి వాహనాల మార్గం సుగుమం చేసారు.దింతో ఆర్థివో కు వాహన దారులు కృతజ్ఞతలు తెలిపారు.

# పోచారం ప్రాజెక్టుకు జల కళ

- భారీగా వచ్చి చేరుతున్న వర్షపు నీరు
- జలకళను సంతరించుకుంటున్న చెరువులు,
- పొంగిపొర్లుతున్న వాగులు,వంకలు
- అలుగు పై నుంచి పారుతున్న పోచారం ప్రాజెక్ట్





నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) : బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపిడన ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతలైన గుండారాం,లింగంపేట్ వాగుల ద్వారా భారీగా వరద నీరు వచ్చి చేరడంతో పోచారం ప్రాజెక్ట్ జల కళను సంతరించుకుంది. దింతో చెరువులు, వాగులు జలకళను సంతరించుకుంటున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాలనుంచి గుండారం, వాగుల ద్వారా పోచారం ప్రాజెక్ట్ లోకి 30 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరి అలుగుపై నుంచి పొంగి పోర్లి మంజీరా నదీ కాలువ ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్ట్ లోకి ప్రవేశిస్తుందని ఇరిగేషన్ డిఇ వెంకటేశ్వర్లు తెలిపారు. పోచారం ప్రాజెక్ట్ ఆ వరద ఉధృతితో నిండి జలకళ ను సంతరించుకుంది.దింతో పర్యాటకుల సందడి నెలకొంటోంది. వాగులు, వంకలు వరద ప్రభా వంతో ఉధృతంగా ప్రవాహిస్తున్నాయి. ప్రాజెక్టు పరివాహక ప్రాంత రైతులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఈ సీజన్లో ప్రాజెక్ట్‌లోకి భారీగా వరద నీరు రావడం ఇదే మొదటిసారి కావడం విశేషం. జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులు గా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మండలాల్లో సాధారణం కంటే అధికంగా వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురవడంతో రైతులు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**చెరువులకు జలకళ**

మండలంలోని పలు చెరువులు జలకళను సంతరించుకుంటున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండంలోని పలు చెరువులు, కుంటలు నీటితో నిండుతున్నాయి. ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ సీజన్లో వర్షం జోరుగా కురుస్తుండడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షం కురవడంతో చెరువులు జలకళను సంతరించుకున్నాయి. వానాకాలం పంటలకు ఇక డోకాలేదని ఆయా కట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**అలుగు దూకిన గంగమ్మ**

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు చెరువుల్లోని గంగమ్మ అలుగు దూకుతోంది. జులై మొదటి వారంలో కురిసిన వర్షాలకు చెరువుల్లో వరుద నీరు వచ్చి చేరింది. దీనికి తోడు గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కాస్త పూర్తిగా నిండుకొని అలుగులు పోస్తున్నాయి. మొన్నటి వరకు నీరు లేక బోసిపోయిన పోచారం ప్రాజెక్ట్ చెరువు నిండుకుండలా కనిపిస్తోంది. భారీగా వరద నీరు వచ్చి చేరడంతో అలుగు పారుతుండటంతో జలకళను సంతరించుకుంది.

**ప్రాజెక్ట్ ను పరిశీలించిన అధికారులు**

పోచారం ప్రాజెక్టు నిండి నిండుకుండల ప్రవహించడంతో అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పర్యవేక్షిస్తున్నారు.ఆదివారం జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్,ఎల్లారెడ్డి ఆర్డివో మన్నే ప్రభాకర్ లు సందర్శించి పర్యవేక్షించారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరంమైతే తప్ప బయటకు రావద్దని చేపల వేటగాళ్లు వేటకు వెళ్ళద్దని రైతులు పొలాల్లో విద్యుత్ స్తంభాలు,తీగలకు దూరంగా ఉండాలని వారు సూచించారు.


## రేవంత్ రెడ్డి కాన్సెప్ట్ ఇప్పటికైనా అర్థమైందా?

- హైదరాబాదులో అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం
- రేవంత్ రెడ్డి నిర్ణయం సాహసోపేతమన్న నాగబాబు
- ఆయన చర్యలను అందరూ అభినందించాలంటూ ట్వీట్




హైదరాబాద్, సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) : హైదరాబాదులో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తూ 'హైడ్రా' కదం తొక్కుతున్న సంగతి తెలిసిందే. దీనిపై సినీ నటుడు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు స్పందించారు.వర్షాలు పడి తూములు తెగిపోయి, చెరువులు, నాలాలు ఉప్పొంగి అపార్ట్ మెంట్ లలోకి కూడా నీళ్లు రావడం, కొన్ని సామాన్య ప్రాణాలు కూడా బలికావడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. అందుకు ముఖ్య కారణం చెరువులను, నాలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేయడమేనని నాగబాబు స్పష్టం చేశారు."తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేపట్టిన హైడ్రా కాన్సెప్ట్ ఇప్పటికైనా అర్థమైందా? రేవంత్ రెడ్డి గారు తీసుకున్న సాహసోపేత నిర్ణయాన్ని, నిబద్ధతతో కూడిన చర్యలను మనమందరం అభినందిద్దాం. రేవంత్ రెడ్డి మా సంపూర్ణ సహకారం మీకే" అంటూ నాగబాబు సోషల్ మీడియాలో స్పందించారు.

## భారీ వర్షాల ఎఫెక్ట్...
## 30 రైళ్లు రద్దు... మరికొన్ని దారిమళ్లింపు




ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దక్షిణ మధ్య రైల్వే 30కిపైగా రైళ్లను రద్దు చేసింది. మరికొన్నింటిని పాక్షికంగా రద్దు చేయగా, కొన్ని రైళ్లను దారిమళ్లించింది. ప్రయాణికులు ఈ విషయాన్ని గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరింది. అత్యవసర సాయం కోసం హెల్ప్‌లైన్ నంబర్లను ప్రకటించింది.

లోకంతీరు

RNI NO. TELTEL201876342




నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ | సోమవారం | 02-09-2024 | పేజీలు : 08 | వెల ; 3.00

## లోకంతీరు ప్రత్యేక కథనం

# సిర్నాపల్లి సంస్థాన వీరత్వం

- 1905 లో రైలు మార్గం..!
- బ్రిటిష్ సామ్రాజ్యం తో పోరాటం..!
- రైలు మార్గాన్ని వేయించిన వీరవనిత...!
- సిర్నాపల్లి దొరసాని..!



**ఉమ్మడి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 01 (లోకంతీరు ) ;** నిజాం ప్రభుత్వాలకు విధేయంగా కొనసాగిన సంస్థానం.నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలంలో సీర్నాపల్లి సంస్థానం ఉన్నది. ఇది ఒక చిన్న గ్రామం. సంస్థానం ముఖ్య కేంద్రంగా కొనసాగినందున చరిత్ర సృష్టించింది.1687లో గోల్కొండ రాజ్యాన్ని ఔరంగజేబు జయించినప్పుడు సిర్నాపల్లి సంస్థానం ఏర్పడింది. ధర్పల్లి, భీమ్గల్ , ఇందూరు గా నిజామాబాద్ అప్పుడు,ఇందల్వాయి,జానకంపేట, నవీపేట, రెంజల్ , యాంచ, బాసర వంటి 141గ్రామాలు ఈ సంస్థానం అధీనంలో ఉండేవి.సంస్థాన మూల పురుషుడు చెన్నారెడ్డి. 17 ఈ సంస్థానానికి సుమారు 400 సంవత్సరాల చరిత్ర ఉన్నది.మూలపురుషుడు చెన్నారెడ్డి,రాజధాని సిర్నాపల్లి

**ఇంటిపేరు శీలం చీలం**

వివరాలు ఇలా సంస్థాన మూలపురుషుడు చెన్నారెడ్డి జన రంజకంగా పరిపాలన చేసి వ్యవసాయ అభివృద్ధికి తటాకాలు కుంటలు బావులు తవ్వించాడు. చెన్నారెడ్డి కుమారుడు రఘుపతిరెడ్డి. తండ్రి తరువాత పరిపాలనకు వచ్చిన రఘుపతిరెడ్డి తండ్రి బాటలోనే వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తూ గ్రామాలను కూడా అభివృద్ధి చేశాడు.









రఘుపతిరెడ్డి తనయుడు రెండవ చెన్నారెడ్డి. ఇతడి తనయుడు రామిరెడ్డి. ఇతడు అడవులను కొట్టించి వ్యవసాయ యోగ్యమైన భూమిని తయారు చేసి రైతులకు ఉచితంగా పంచిపెట్టాడు. రామిరెడ్డి తనయుడు రెండవ రఘునాథరెడ్డి. ఇతడి కుమారుడు మూడవ చెన్నారెడ్డి. రెండవ రఘునాథరెడ్డి అకాల మరణంతో భార్య పరిపాలనకు వచ్చింది. ఆ తరువాత మూడవ చెన్నారెడ్డి పరిపాలనకు వచ్చాడు. మూడవ చెన్నారెడ్డి కుమారుడు వెంకటరెడ్డి. వెంకటరెడ్డి కుమారుడు నాలుగవ చెన్నారెడ్డి. నాలుగవ చెన్నారెడ్డి మరణం తర్వాత అతడి భార్య ఉషమ్మ పాలనా బాధ్యతలు తీసుకుంది. ఈమె వీరనారి. ధైర్య సాహసాలు ఉన్న వనిత.

**రాణి ఉషమ్మ ....!**

రాణి ఉషమ్మ వీరత్వం గురించి చెప్పుకుంటే 1762 - 1803 మధ్య హైదరాబాద్ రాజ్యాన్ని నవాబ్ మీర్ నిజాం అలీఖాన్ సిద్ధిఖి అసఫ్ జా పాలించాడు.1795 లో మరాఠ పేష్వా మాధవరావు కు నిజాం ఆలీ ఖాన్ కు యుద్ధం జరిగింది. ఈ యుద్ధం పేరు ఖర్దా ఈ యుద్ధంలో నిజాం ఆలీ ఖాన్ ఓడిపోయాడు. దైలతాబాద్, ఔరంగాబాద్, సోలాపూర్ లను వారికి అప్పగించి, 3 కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించాడు.నిజాం అలీఖాన్ ఖర్దా యుద్ధం జరిపినప్పుడు, రాణి ఉషమ్మ ఆయుధాలు ధరించి స్వయంగా యుద్ధంలో పాల్గొన్నది.నిజాం ప్రభువుపై నిర్మల్ దుర్గాధిపతి తిరుగుబాటు చేసినప్పుడు కూడా యుద్ధంలో సహకరించింది. రాణి ఉషమ్మ తర్వాత రాజారాం,రాజారాంరెడ్డి సంస్థానాధీశుడయ్యాడు.రాజారామ్, రాజారాంరెడ్డి భార్య జానకమ్మ .ఈ దంపతుల కుమారుడు మూడవ రఘుపతిరెడ్డి.ఇతడి భార్య మంగమ్మ ఈ దంపతుల కుమారుడు రాజా ప్రతాపరెడ్డి. ఈ ప్రతాపరెడ్డి భార్యనే సంస్థానంలో ప్రఖ్యాతి గాంచిన శీలం జానకిబాయమ్మ.

**రఘుపతిరెడ్డి తర్వాత..!**

సంస్థానం కొన్నాళ్ళు నర్సాగౌడ్ అధీనంలో ఉండేది. ఆ తర్వాత శీలం ప్రతాపరెడ్డి ఆధీనంలోకి వచ్చింది. అని కొందరు రాసారు.కానీ వివరాల్లోకి వెళ్తే నిజమాబాద్ ప్రాంతానికి చెందిన రాజా నర్సాగౌడ్ గొప్ప దానకర్ణుడు.వీరి జీవితకాలం 1866- 1948 వరకు. జానకిబాయమ్మ సంస్థానాన్ని పాలిస్తున్న సమయంలో నర్సాగౌడ్ జన్మించారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలకు స్వచ్ఛందంగా సహాయం అందించాడు.నిజామాబాదులో మొదటి నీటిట్యాంకు నిర్మాణంలో జానకీబాయమ్మ ఆధ్వర్యంలో సహకారం అందించాడు.ఏడవ నిజాం నుండి రాజా బిరుదును పొందాడు.

**శీలం జానకీబాయమ్మ పాలన..!**

బాన్సువాడ మండలం పిట్లం గ్రామానికి చెందిన లింగారెడ్డి కుమార్తె శీలం జానకిబాయమ్మ. 12 ఏళ్ల వయసులోనే రాజ ప్రతాపరెడ్డి తో వివాహం జరిగింది. వివాహం జరిగిన కొన్నాళ్లకే ప్రతాపరెడ్డి కాలం చేశాడు. ఆ విధంగా 12 ఏళ్ల వయసులోనే పాలనకు వచ్చిన శీలం జానకిబాయమ్మ 1859 నుండి 1920 వరకు 60 ఏండ్లు సంస్థానాన్ని గొప్పగా పాలించింది.1921లో జానకీబాయమ్మమరణించింది

ముఖ్యంగా శీలం..! జానకిబాయమ్మ ప్రతాపరెడ్డి దంపతులకు సంతానం లేకపోవడంతో,జానకిబాయమ్మ తన తమ్ముడి,కుమారుడైన రఘుపతిరెడ్డిని దత్తత తీసుకుంది.ఈ రఘుపతిరెడ్డి భార్య మంగమ్మ. ఈ దంపతులకు కూడా సంతానం కలగకపోవడంతో రామలింగారెడ్డిని దత్తత తీసుకున్నారు. వనపర్తి రాజా రెండవ రామేశ్వరరావు కుమార్తె జానమ్మ రామలింగారెడ్డిని 1916 లో వివాహం చేసుకుంది. ఈ వివాహం సందర్భంగానే పెళ్లికి వచ్చిన పెద్దలతో మాట్లాడి రాజబహదూర్ వెంకటరామిరెడ్డి రెడ్డి హాస్టల్ నిర్మాణానికి అంకురార్పణ చేశారు.రాజా రామలింగారెడ్డి, జానమ్మల కుమారుడు శీలం రాంభూపాల్ రెడ్డి. వీరు ఐ.ఎ .ఎస్ అధికారిగా పదవీవిరమణ చేసి 2013లో మరణించారు. వీరి కుమార్తె అనురాధారెడ్డి.పింగళి వారి కోడలు. ఆమె సాంస్కృతిక వారసత్వ సంస్థ ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ కల్చరల్ అండ్ హెరిటేజ్ కు కన్వీనరుగా మంచి పేరు సంపాదించుకున్నారు.

**సిర్రాపల్లి దొరసానిగా..!**

జానకీబాయి పగటి మషాల్ దొరసానిగా ప్రసిద్ధి చెందింది. . పగటి మషాల్ అంటే పగలే దివిటీలు వెలగటం అని అర్థం. పగటిపూట దివిటీలతో పల్లకీలో వెళ్ళడం అత్యున్నతమైన రాజగౌరవం. తెలంగాణలో కొందరు దొరలు కూడా పగటి మషాల్ దొరలుగా కొనసాగారు.అనుచరులతో కలిసి గ్రామాల్లో పర్యటించి ప్రజల బాధలను స్వయంగా తెలుసుకునేది. ఇందుకు గుర్రంపై బయలుదేరేది. సంస్థాన పాలనలో లింగన్న పట్వారి కీలక పాత్ర పోషించాడు. తన సిబ్బంది సహాయ సహకారాలతో జానకీబాయమ్మ ఆనాటి పాలన విధివిధానాలలో భాగంగా తన ఆధీనంలో ఉన్న గ్రామాల నుండి పన్నులు వసూలు చేసి, నిజాం ప్రభువుకి నిజాయితీగా లెక్కలు అప్పజెప్పేది. ఆ విధంగా నిజాం ప్రభువు అభిమానాన్ని చూరగొన్నది. నిజాం ప్రభు అండదండలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది.ఇందులో భాగంగా చెరువులు కుంటలు బావులు, కాలువలు తవ్వించింది. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసింది.ఇందల్వాయి చెరువు, మంచిప్ప చెరువు, జానంపేట చెరువు, నల్లవెల్లి మత్తడి, దోన్కల్ కాలువ, లోలం చెరువు నిర్మించారు.సిర్నాపల్లి గడితో పాటుగా , పాతగంజ్లోని క్లాక్ టవర్ , నవీపేట గడి, నిర్మించారు.రఘునాథ ఆలయం,రఘునాథ చెరువు, ఖిల్లా రామాలయం, ఇందల్వాయి రామాలయం, జానకంపేట,లక్ష్మీనరసింహస్వామి ఆలయాలను పునరుద్ధరణ చేశారు.రాజ్యంలో ఒకానొక సమయంలో కరవు ఏర్పడింది. ప్రజలు తిండి గింజలులేక అల్లాడిపోతున్నారు. ఇటువంటి దుర్భర పరిస్థితిలో నిజాం దూతగా ఒక అధికారి పన్ను వసూలుకు సంస్థానంలోకి వచ్చాడు. ప్రజలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేసాడు. జానకీబాయమ్మ అధికారిని బండికి కట్టేసి ఊరు బయటకు పంపించి ప్రజాబంధువుగా నిరూపించుకుంది.

**పర్యాటక ప్రాంతంగా సిర్నాపల్లి..!**

జలపాతం జానకిబాయమ్మ నిర్మించినదే.నిజామాబాద్ బోధన్ దగ్గర ఉన్న జానకంపేట గ్రామాన్ని జానకిబాయమ్మ తన పేరిట నిర్మించింది. జనవాసాలకు స్థలాలను కేటాయించింది.నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్ అసఫ్ జా 6వ 1899 లో హైదరాబాద్-బోధన్ మీదుగా మన్మాడ్ రైల్వే లైన్ను తలపెట్టారు. జానకీబాయమ్మ నిజాం ప్రభువు దగ్గర తన పరపతి ఉపయోగించి రైల్వేలైనును సిర్నాపల్లి, ఇందూర్ మీదుగా మళ్ళించారు.

**ఫలితంగా 1905 లోనే సిర్నాపల్లికి రైలు..!**

సౌకర్య భాగ్యం కలిగింది. ఇందుకు కృతజ్ఞతగా జానకీబాయమ్మ ఇందూరు పేరును నిజాం పేరుమీద నిజాం బాద్ మార్చింది. కాలక్రమేనా ఇదే నిజామాబాదుగా మారిపోయింది.జానకీబాయమ్మ గురించి రెండు కథనాలు కూడా ప్రచారంలో ఉన్నాయి.

1 )రాణీ జానకీబాయి వేల్పూరు సంస్థానానికి చెందిన రేకులపల్లి కుటుంబపు ఆడపడుచు అని ప్రచారంలో ఉన్నది.2) నిజాం దగ్గర పనిచేసే ఒక అధికారి వేట కోసం అడవిలోకి ఒంటరిగా వెళ్ళి దారి తప్పాడు.కట్టెల కోసం వచ్చిన ఒక పన్నెండేళ్ళ అమ్మాయి ఆ అధికారిని క్షేమంగా అడవినుండి బయటకు తీసుకు వచ్చింది . చురుకుదనం చూసిన ఆ అధికారి నిజాం రాజుతో సంప్రదించి, సంబంధిత సిర్నాపల్లి సంస్థానానికి ఆ బాలికకు అప్పగించాడని ఒక కథనం.3) నీవు సిర్నాపల్లి దొరసానివా? నీవు సిర్నాపల్లి దొరసానివిలే నీకేం తక్కువ? ఆమె ఏమైనా సిర్నాపల్లి దొరసానా?వంటి నానుడులు సామెతలు కూడా స్థానికంగా ప్రచారంలో ఉన్నాయి.

**గడి నిర్మాణం..!**

దాదాపు 5 ఎకరాల్లో 1910-13లలో సిర్నాపల్లి గడి నిర్మాణం జరిగింది. ఇండో- యూరోపియన్ నిర్మాణశైలితో ఈ గడీ నిర్మితమైంది .లోపల 20 గదులు, ఆకాలంలోనే వాటంతట అవే మూసుకునే తలుపులు, శత్రువులు దాడి చేసినప్పుడు,తప్పించుకోవడానికి రహస్య మార్గాలు ఉన్నాయి.భవనం ముందు భాగంలో నిర్మించిన ఆర్చీల డిజైన్ లను గోదీప్ డిజైన్లు అంటారు. ఈ నిర్మాణాలు ఎక్కువగా పశ్చిమ యూరప్ ప్రాంతాల్లో రాజ కుటుంబాల్లో కనిపించేవి. అట్లాగే చలికాలం వెచ్చగా, వేసవికాలం చల్లగా, ఉష్ణోగ్రతలు సమతూకంలో ఉండే సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించి సిమెంట్, స్టీల్, కాంక్రీట్ వాడకుండా ఈ గడీని ఆణువణువునా ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.

**సీర్నాపల్లి సంస్థానాధీశులు..!**

ప్రజాబంధువులు. గొప్పగా పరిపాలన సాగించారు. 1948లో ఈ సంస్థానం హైదరాబాద్ సంస్థానంతో పాటుగా భారతీయునియంలో విలీనం అయ్యింది. సిర్నాపల్లి గడిని ప్రభుత్వానికి అప్పగించారు. అవిధంగా గడి దాదాపు మూడు దశాబ్దాలకుపైగా ప్రభుత్వ పాఠశాలగా సేవలు అందించింది. ప్రస్తుతం అందిస్తూనే ఉంది

లోకంతీరు
RNI NO. TEL/TEL/2018/76342

నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ | సోమవారం | 02-09-2024 | పేజీలు : 08 | వెల ; 3.00

# భక్తి సమాచారం

## // పొలాల అమావాస్య కథ //

### ఈ రోజు పొలాల అమావాస్య.



శ్రావణ మాసం లో వచ్చే బహుళ అమావాస్యను 'పోలాల అమావాస్య' అంటారు. ఈ పోలాల అమావాస్య వ్రతంకు ఎంతో విశిష్టత వుంది. సౌభాగ్యం కోసం, పిల్లల యోగ క్షేమాల కోసం, తమ కుటుంబంకోసం శ్రావణ అమావాస్యనాడు పోలాల అమావాస్య వ్రతం ఈ వ్రతమును ఆచరిస్తారు.ఇది ప్రాంతాచారం. గ్రుహాచారం ఉన్నవారు పూజించే వ్రతం.

**పోలాల అమావాస్య పూజా విధానం:**

పూజచేసే చోట శుభ్రంగా అలికి, వరిపిండితో ముగ్గువేసి, ఒక కందమొక్కను వుంచి, దానికి పసుపుకొమ్ము కట్టిన నాలుగుతోరాలను అక్కడ వుంచి, ముందుగా వినాయకుడికి పూజను చేయాలి. (కందమొక్క దొరకని పక్షంలో కందపిలక పెట్టి పూజ చేసుకొనవచ్చును.) తర్వాత మంగళగౌరీదేవిని కానీ, సంతానలక్ష్మిని కానీ ఆ కందమొక్కలోకి ఆవాహనచేసి షోడశోపచార పూజను చేయవలెను. తొమ్మిది పూర్ణం బూర్లు మరియు తొమ్మిది గారెలు, తొమ్మిది రకముల కూరగాయలతో చేసిన ముక్కల పులుసు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించాలి. తదుపరి కథను చదువుకొని కథా అక్షతలను శిరస్సున ధరించాలి. ఆ తర్వాత కందమొక్కకు ఒక తోరాన్ని కట్టి, మరొకటి తను మెడలో కట్టుకుని, మిగిలిన తోరాన్ని సంతానం మొలలో కట్టాలి(సంతానం ఇంకా లేనివారు అక్కడ ఉన్న పిల్ల కందమొక్కకు సమర్పించవచ్చును).అనంతరం ముత్తయిదువును పూజించి నైవేద్యం పెట్టని తొమ్మిది పూర్ణంబూర్లు, ఒక తోరాన్ని, ఆమెకు వాయనంగా సమర్పించి దీవెనలు అందుకోవాలి.సంతాన క్షేమం కోసం స్త్రీలు ఆచరించే ఈ పూజలో పూర్ణం బూర్లు, గారెలు, తొమ్మిది రకముల కూరగాయలతో చేసిన ముక్కల పులుసు అమ్మవారికి నివేదిస్తారు.

ఆడపిల్లకావాలనుకునేవాళ్ళు( ఉన్నవాళ్ళు) గారెలు సమర్పించాలి.

మగపిల్లవాడు కావాలనుకునేవాళ్ళు బూరెలు (ఉన్నవాళ్ళు ) అమ్మవారికి సమర్పించాలి.

**పోలాల అమావాస్య వ్రత కథ:**

పూర్వం పిల్లలమఱ్ఱి అనే గ్రామంలో సంతానరామావధానులు అనే స్మార్తపండితుడు ఉండేవాడు. ఆయనకు ఏడుగురు మగపిల్లలు. అందరికీ పెళ్లిళ్ళయి, కోడళ్ళు కాపురానికి వచ్చారు. పెద్దకోడళ్ళు ఆరుగురికీ పిల్లలు పుట్టారు గానీ, చిన్నకోడలు సుగుణకు మాత్రం పిల్లలు పుట్టడం, వెంటనే చనిపోతూండడం జరిగేది. అలా ఆరుసార్లు జరిగింది. ఆ కారణంగా ఏ కోడలికీ ఆ ఆరు సంవత్సరాలూ 'పోలాల అమావాస్య వ్రతం' చేసుకోవడం కుదరలేదు. అందుచేత సుగుణంటే వారికి చాలా కోపం. సూటిపోటి మాటలతో బాధించేవారు. ఏడవ సంవత్సరం సుగుణ మరోసారి గర్భవతి అయింది. ఈ సారి సుగుణను పిలవకుండా వ్రతం చేసుకోవాలని పెద్దకొడళ్ళు నిర్ణయించుకున్నారు. సరిగ్గా శ్రావణ అమావాస్యనాడు సుగుణకు ప్రసవమై, మృతశిశువును కంది. ఈ సంగతి తోటికోడళ్ళకు తెలిస్తే తనను వ్రతానికి పిలవరని తలచి, చనిపోయిన బిడ్డను తన గదిలో దాచి, ఎవరికీ అనుమానం రాకుండా తన కడుపు దగ్గర చిన్న గుడ్డలమూట వుంచి తన తోటికోడళ్ళతో కలిసి 'పోలాల అమావాస్య వ్రతాన్ని' ఆచరించింది. ఆ తర్వాత తన ఇంటికి వచ్చి మరణించిన తన పుత్రుని ఎత్తుకుని కన్నీటితో స్మశానానికి వచ్చి, గతంలో తన పుత్రుల సమాధుల దగ్గర కూర్చుని, కన్నీరు మున్నీరుగా విలపించ సాగింది. అప్పటికి బాగా చీకటి పడింది.ఆ సమయంలో గ్రామ సంచారానికి బయలు దేరిన పోలాలమ్మదేవి, సుగుణ దగ్గరకు వచ్చి 'ఎందుకు రోదిస్తున్నావు' అని అడిగింది. సుగుణ తన కన్నీటి కథను వివరించి చెప్పింది. పోలాలమ్మదేవి జాలిపడి, ' సుగుణా.., బాధపడకు. నీ పుత్రుల సమాధుల దగ్గరకు వెళ్లి, ఏ పేర్లయితే నీ పిల్లలకు పెట్టాలనుకున్నావో ఆ పేర్లతో వారిని పిలు' అని చెప్పి మాయమైపోయింది. సుగుణ వెంటనే ఆ సమాధుత దగ్గరకు వెళ్లి తన పుత్రులను పేరుపేరునా పిలిచింది. వెంటనే ఆ సమాధుల నుంచి ఆమె పిల్లలు సజీవంగా లేచివచ్చి తమ తల్లిని కౌగిలించుకున్నారు. సుగుణ ఆనందంగా వారిని దగ్గరకు తీసుకుని, వారిని వెంటబెట్టుకుని ఇంటికి వచ్చి జరిగినదంతా తన తోటికోడళ్ళకు చెప్పింది. అందరూ సంతోషించారు. ఆనాటి నుండి ప్రతి శ్రావణ అమావాస్య నాడు ఈ వ్రతాన్ని ఆచరిస్తూ, పిల్లా,పాపలతో ఆనందమయ జీవితాన్ని అనుభవించి, తరించింది.

# సినిమా

## హైదరాబాదులో బాలకృష్ణ @50 స్వర్ణోత్సవ వేడుకలు





- హాజరైన చిరంజీవి
- 1974లో సినీ కెరీర్ ప్రారంభించిన బాలకృష్ణ
- బాలయ్య సినీ కెరీర్ కు 50 ఏళ్లు పూర్తి

**హైదరాబాద్, సెప్టెంబర్ 01 ( లోకంతీరు ) :**హైదరాబాదులో గోల్డెన్ జూబ్లీ ఈవెంట్ కు హాజరైన బాలయ్య దర్శకులు తెలుగు చిత్రసీమ గర్వించదగ్గ నటుల్లో నందమూరి బాలకృష్ణ ఒకరు. 64 ఏళ్ల వయసులోనూ యాక్షన్ హీరోగా నటిస్తూ, తన సినిమాలను బాక్సాఫీసు దగ్గర బ్లాక్ బస్టర్ హిట్లుగా మలుచుకోవడం బాలయ్య స్పెషాలిటీ. 1974లో ప్రారంభమైన ఆయన కెరీర్ కు 50 ఏళ్లు పూర్తయ్యాయి.ఈ నేపథ్యంలో, హైదరాబాదులో ఇవాళ బాలకృష్ణఏ50 గోల్డెన్ జూబ్లీ వేడుక ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో బాలయ్య బంద్ గలా డ్రెస్ లో మెరిసిపోయారు. ఎప్పట్లాగానే హైఓల్టేజ్ ఎనర్జీతో కనిపించారు. ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి హాజరుకావడం హైలెట్ అని చెప్పాలి. ఇక, బాలకృష్ణతో సినిమాలు తెరకెక్కించిన దర్శకులు రాఘవేంద్రరావు, కోదండరామిరెడ్డి, బోయపాటి శ్రీను, ఎస్వీ కృష్ణారెడ్డి తదితరులు ఈ స్వర్ణోత్సవ వేడుకలకు హాజరయ్యారు.




నందమూరి బాలకృష్ణ... ఈ పేరు వింటేనే ఆయన అభిమానుల్లో ఏదో తెలియని వైబ్రేషన్ వస్తుంది. 'జై బాలయ్య' అనే నినాదం... వారిలోని ఎనర్జీని రెట్టింపు చేస్తుంది. విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు వారసుడిగా సినీరంగ ప్రవేశం చేసిన బాలకృష్ణ... ఏనాడూ వెనుతిరిగి చూసుకోలేదు. నటుడిగా ఆయన 50 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. హీరోగా కొన్నేళ్లు కొనసాగడమే కష్టమైతే... ఇన్నేళ్లుగా బాలయ్య హీరోగా కొనసాగుతూనే ఉండటం ఆయన స్టార్ డమ్ కు నిదర్శనం.రాజకీయాల్లో సైతం ఓటమి ఎరుగని నేతగా బాలకృష్ణ నిలిచారు. హిందూపురం ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ కొట్టారు. తన నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళుతున్నారు. "చరిత్ర సృష్టించాలన్నా... దాన్ని తిరగరాయాలన్నా నాకే సాధ్యం" అని బాలయ్య అంటుంటారు. ఇందులో ఏమాత్రం అతిశయోక్తి లేదు.1960 జూన్ 10 బాలకృష్ణ జన్మించారు. పేరు బాలకృష్ణ అయినా... ఇంట్లో అందరూ బాలయ్య అనే పిలుస్తారు. తన తండ్రి ఎన్టీఆర్ సినిమా షూటింగులతో బిజీగా ఉండటం వల్ల... చిన్నప్పటి నుంచి ఆయనతో బాలయ్య గడిపిన సమయం తక్కువనే చెప్పుకోవాలి. 1974లో తొమ్మిదో తరగతి చదువుతున్నప్పుడు బాలయ్య సినీ ఆరంగేట్రం చేశారు.ఎన్టీఆర్ నిర్మాతగా, దర్శకుడిగా తెరకెక్కించిన 'తాతమ్మకల' చిత్రంలో తొలిసారి బాలయ్య నటించారు. ఈ సినిమాలో భానుమతిమునిమనవడి పాత్రను ఆయన పోషించారు. తొలి చిత్రంతోనే అందరినీ ఆకట్టుకున్న బాలకృష్ణ త్వరలోనే హీరోగా మారిపోయారు. 1984లో వచ్చిన 'సాహసమే జీవితం' సినిమాతో హీరోగా మారారు. అప్పటి నుంచి అగ్ర హీరోగా ఆయన ప్రస్థానం కొనసాగుతూ ఉంది.తన కెరీర్లో కొన్ని డిజాస్టర్లు వచ్చినా తనదైన శైలిలో వాటిని అధిగమించి సక్సెస్ ఫుల్ హీరోగా కొనసాగారు. ఇండియాలో 50 ఏళ్ల పాటు నటుడిగా కొనసాగిన అతికొద్ది మందిలో ఒకరిగా నిలిచారు.ఎన్టీఆర్ వారసుడిగా సినీ రంగంలో కొనసాగడం అంత ఈజీ కాదు. తన తండ్రి ప్రభావం తనపై పడకుండా బాలయ్య తనకంటూ ఒక స్టైల్, ఒక ట్రెండ్ సృష్టించుకున్నారు. ఆయన డైలాగ్ డెలివరీ కూడా ప్రత్యేకంగా ఉంటుంది. కంటి చూపుతో చంపేస్తా... ఒక్కవైపే చూడు, రెండోవైపు చూడాలనుకోవద్దు... ఇలాంటి పంచ్ డైలాగులు బాలయ్య సినిమాల్లో కోకొల్లలు. తొడ కొడితే టాటా సుమోలు గాల్లోకి ఎగరాలన్నా, రైలు వెనక్కివెళ్లిపోవాలన్నా అది బాలయ్యకే సాధ్యం. మాస్ సినిమాలు, ఫ్యాక్షన్ చిత్రాలతో బాలయ్య చెలరేగిపోయారు. బాలకృష్ణ నటించిన సమరసింహారెడ్డి, నరసింహనాయుడు వంటి ఫ్యాక్షన్ చిత్రాలు బ్లాక్ బస్టర్లుగా నిలిచాయి. ఈ రోజుల్లో పౌరాణిక చిత్రాలు చేసే ధైర్యం ఏ హీరోకు లేదనే చెప్పుకోవచ్చు. కానీ ఆ ధైర్యం బాలయ్య మాత్రమే చేయగలరు. 'ఆదిత్య 369' వంటి సైన్స్ ఫిక్షన్ సినిమాలు చేయడం కూడా బాలయ్యకే సాధ్యం.కరోనా మహమ్మారి పంజా విసిరిన తర్వాత సినిమాలను విడుదల చేయడానికి హీరోలు, నిర్మాతలు, దర్శకులు వెనకడుగు వేస్తున్న సమయంలో... టాలీవుడ్ లో ఆత్మస్థైర్యం నింపిన హీరో బాలయ్య. ఎంతో ధైర్యంగా ఆయన తన 'అఖండ' చిత్రాన్ని విడుదల చేశారు. సెన్సేషనల్ హిట్ కొట్టిన ఆ చిత్రం ఏకంగా రూ. 100 కోట్లకు పైగా వసూళ్లను సాధించి, సత్తా చాటింది. ఆ తర్వాత ఇతర హీరోలు కూడా ధైర్యంగా తమ సినిమాలను విడుదల చేశారు. తన కెరీర్లో ఉత్తమ నటుడిగా బాలకృష్ణ మూడు నంది పురస్కారాలతో పాటు, పలు అవార్డులను కైవసం చేసుకున్నారు. 2001లో వచ్చిన 'నరసింహనాయుడు', 2010లో వచ్చిన 'సింహా', 2014లో వచ్చిన 'లెజెండ్' చిత్రాలకు గాను ఆయన ఉత్తమ నటుడు పురస్కారాలను అందుకున్నారు. తన తల్లి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన బసవతారకం ఆసుపత్రికి ఛైర్మన్ గా వ్యవహరిస్తూ ఆయన క్యాన్సర్ బాధితులకు సేవ చేస్తున్నారు. ఎంతో మంది పేదలకు ఆపన్న హస్తం అందిస్తున్నారు.నటుడిగా బాలకృష్ణ 50 ఏళ్లను పూర్తి చేసుకున్న సందర్భంగా టాలీవుడ్ లో పండుగ వాతావరణం నెలకొంది. బాలయ్య 50 ఏళ్ల స్వర్ణోత్సవ వేడుకలను తెలుగు సినీ పరిశ్రమ ఈ సాయంత్రం హైదరాబాద్ లో అత్యంత ఘనంగా నిర్వహించబోతోంది. ఈ వేడుకకు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరవుతున్నారు.

Edited ,Printed, Published & Downloaded at S.S Printers & File Makers , Pusalagally, Jawahar Road, Town & Dist. Nizamabad -503001 : Telangana State
www.lokamteeru.com RNI No. TEL/TEL/22018/76342 Editor : Byagal Srinivas Office Address : Chandra Shekar Colony , Nizambadad -